
# ప్రజాజ్యోతి



భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 18 | జులై | 2024 ◆ పేజీలు : 6


## భక్తి, శ్రద్ధలతో మొహర్రం పండుగ వేడుకలు



◆ లోపలి పేజీల్లో...



# ఏజెన్సీలో... డ్రాగన్ ఫ్రూట్

6 లో..

- మూడు ఎకరాల్లో సాగు చేస్తున్న రైతు
- ఈ ఏడు పదిహేను టన్నుల పంట అంచనా
- ఆర్థికంగా ఎదిగేందుకు రైతు వినూత్న ప్రయత్నం
- యువ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న కొమ్మ సత్యనారాయణ

◆ మణుగూరు / కరకగూడెం, ప్రజాజ్యోతి

డ్రాగన్ ఫ్రూట్ ఈ మధ్యకాలంలో ఈ పేరు తెలియని వారు ఉండరు. డ్రాగన్‌ఫ్రూట్ మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఈ పండులో వ్యాధి నిరోధకశక్తి అధికంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కిడ్నీ సంబంధ వ్యాధులకు, అజీర్ణ సమస్యలకు ఈ పండు ఔషధంగా పనిచేస్తుంది. ఈ పంట రైతులకు దీర్ఘకాలిక ఆదాయాన్ని అందిస్తుంది. రాష్ట్రంలో ఈ పంట సాగు విస్తీర్ణం ఇప్పుడిప్పుడే పెరుగుతున్నది. ఏజెన్సీ ప్రాంతాల్లో వరి సాగు, మొక్కజొన్న, పంటలేకాక డ్రాగన్ ఫ్రూట్ లాంటి పంటలను కూడా సాగు చేయవచ్చునని ఓ యువ రైతు నిరూపిస్తున్నాడు.

# నిషేధిత గంజాయి స్వాధీనం

- గంజాయిని తరలిస్తున్న కారును పాల్వంచ వద్ద పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ పోలీసులు
- గంజాయిని తరలిస్తున్న కారు, ఇద్దరు వ్యక్తుల అరెస్టు
- పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ. 19.25 లక్షలు




2 లో...



# ఛత్తీస్‌గఢ్ - మహారాష్ట్ర సరిహద్దులో... ఎన్‌కౌంటర్

- ఎస్సై సహా 2 జవాన్లకు గాయాలు
- సీ-60 కమాండో గడ్చిరోలికి విమానం
- మూడు గంటల పాటు కొనసాగిన ఎన్ కౌంటర్

*భద్రాచలం, జూలై 17, ప్రజాజ్యోతి*

ఛత్తీస్ గఢ్ లోని కంకేర్ జిల్లా పక్కనే ఉన్న మహారాష్ట్రలోని గడ్చిరోలిలో భద్రతా బలగాలకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఎన్ కౌంటర్ లో సబ్ ఇన్ స్పెక్టర్ తో సహా ఇద్దరు సైనికులు గాయపడ్డారు. ఈ ఎన్ కౌంటర్ మధ్యాహ్నం 1:30 మరియు 2:00 గంటల మధ్య ఝరవండి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో సి-60 మహారాష్ట్ర పోలీస్ పార్టీ మరియు నక్సలైట్ల మధ్య జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో మహారాష్ట్ర పోలీస్ సి-60 పార్టీకి చెందిన సబ్ ఇన్ స్పెక్టర్ సతీష్ పాటిల్ ఎడమ భుజంపై కాల్చారు. గాయపడిన సైనికుడిని కంకేర్ జిల్లాలోని బ్యాండ్ పోలీస్ స్టేషన్ నుంచి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి తరలించారు. 4 గంటలకు హెలికాప్టర్ బయలుదేరింది. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి.



# గంజాయి పట్టివేత..




పాల్వంచ, జూలై 17, ప్రజాజ్యోతి:

ఆంధ్రా, ఒరిస్సా బార్డర్ల మీదుగా వయా ఖమ్మం మీదుగా హైదరాబాద్ కు కారులో తరలిస్తున్న గంజాయిని బుధవారం ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే..ఒకే కారులో గంజాయిని తరలిస్తున్నారనే సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్ కారు కోసం పాల్వంచ వద్ద మాటు వేశారు. ఒరిస్సా నుంచి అక్రమంగా కారులో తరలిస్తున్న గంజాయిని పాల్వంచ సమీపంలో పట్టుకున్నారు. కారులో ఉన్న గంజాయిని తూకం వేయగా 77.2కేజీలుగా ఉంది. ఈ గంజాయి విలువ రూ.19.25లక్షలుగా ఉంటుందని ఎక్సైజ్ అధికారులు అంచనాలు వేశారు. గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితుల్లో నరదేవ్ సింగ్ , ఆతుల్ పాల్ ఉన్నారు. కొత్తగా వచ్చిన ఎన్ డీపీఎస్ చట్టాల ప్రకారం పట్టుకున్న గంజాయిని నిందితులను వీడియో తీసి కోర్టు ముందు హాజరుపరిచారు. గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ రమేష్ , హెడ్ కానిస్టేబుల్ ఖరీమ్ లతో పాటు సిబ్బంది ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్ ను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ విబికమలాసన్ రెడ్డి, ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్ లు అభినందించారు.

## ఆధునికమైన పద్ధతిలో వ్యవసాయం చేయడమే రైతు అభివృద్ధి




చర్ల, జూలై 17, ప్రజాజ్యోతి:

చర్ల మండల కేంద్రంలో ఆర్. కొత్తగూడెం గ్రామంలో ఐటిసి బంగారు భవిష్యత్తు కార్యక్రమంలో మైరాడ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజర్లు సాగర్, గీత మాట్లాడుతూ జామాయిల్ మొక్కలు వేసుకునే పద్ధతిలో రైతులకు అందగా అగ్రో ఫారెస్ట్ ఉంటుందని, అగ్రో ఫారెస్ట్ వలన జామాయిల్ మధ్యలో అంతర పంటలు వేసుకోవడం ద్వారా, రైతు ప్రతి సంవత్సరం ఆదాయం పొందవచ్చు తెలిపారు. నాలుగు సంవత్సరాల తర్వాత జామాయిలు మొక్కలు పైన అధిక ఆదాయం పొందవచ్చు అని పేర్కొన్నారు. రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే జామాయిల్ తో పాటు సుస్థిర వ్యవసాయం చేయాలని పురాతనాన్ని పద్ధతిలో కాకుండా ,ఆధునికమైన పద్ధతుల్లో డ్రమ్ సీడర్, సీడ్ డీలర్ ను ఉపయోగించి, అంతర పంటలు వేయడం వలన,వ్యవసాయం చేయడం రైతుకు ఎకరానికి 10000/- నుండి 14000/- వేల రూపాయలు ఆదాయం రైతు పొందవచ్చు అని తెలిపారు. సుస్థిర వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గీతా, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అజయ్ , మైరడా సోషల్ మొబిలైజర్ వి. నవీన్, కే. నరసింహారావు, పి. రాములు, గోపాలరావు, రమేష్ జనార్ధన్ ,సాయిరాం, రైతులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు.... ఈ గ్రామీణ వైద్యుడు

**సీపీఆర్ చేసి పదుల సంఖ్యలో ప్రజల ప్రాణాలు కాపాడిన సుభాని**

ములకలపల్లి, జూలై 17, ప్రజాజ్యోతి:

వైద్యం అందని గిరిజన గ్రామాల ప్రజల అపద్బాంధవుడు ఈ గ్రామీణ వైద్యుడు... అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందించి ప్రాణాలను కాపాడమే ప్రవృత్తి గత 34 సంవత్సరాలుగా ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేసి ఎందరికో ప్రథమ చికిత్స అందించి ప్రాణాలను కాపాడిన ఆపద్బాంధవుడిగా మారారు. గుండె పోటు కు గురై తన వద్దకు వచ్చిన వారికి సీపీఆర్ చేసి ఎందరికో ప్రాణాలను నిలబెట్టారు. మంగళవారం రాత్రి గండిప్రోలు గ్రామానికి చెందిన పాయం వెంకటేశ్వర్లుకు గుండెపోటురావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. అపస్మారక స్థితిలో ఉన్న పాయం వేకటేశ్వర్లు కు సీపీఆర్ చేసి, మెరుగైన వైద్యం కోసం వైద్యశాలకు తరలించారు. అత్యవసర సమయంలో స్పందించి సీపీఆర్ అందించడంతో పాయం వెంకటేశ్వర్లు ప్రాణాలు నిలిచాయని, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో పలువురు సుభానిని అభినందించారు.



# మిషన్ భగీరథ కార్మికుడు అనారోగ్యంతో దుర్మరణం

**కుటుంబాని ఆదుకోవాలని తెలంగాణ ప్రగతి శీల మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ వినతి పత్రం**



చర్ల, జూలై 17, ప్రజాజ్యోతి

చర్ల మండలంలో ఆర్. డబ్ల్యు పంప్ హౌస్ వద్ద వాచ్ మెన్ గా పనిచేస్తున్న మద్దిబోయిన సంతోష్ అనారోగ్య కారణంగా మరణించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతి శీల మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్, మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో ఆయన పార్థీ దేహాన్ని సందర్శించి నివాళులర్పించినారు. భద్రాచలం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు మేడి సుందర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులు చనిపోతే 25 లక్షల రూపాయలు వారి కుటుంబానికి ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని, మరణించిన కార్మికుని ఉద్యోగాన్ని వారి కుటుంబ సభ్యులకు ఇచ్చి ఆదుకోవాలని, మిషన్ భగీరథ సూపర్వైజర్ అధికారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. చనిపోయిన సంతోష్ కుటుంబానికి మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్ . టి.యు భద్రాచలం నాయకులు కొండా చరణ్, చర్ల మండల మిషన్ భగీరథ కార్మిక వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం. ఎల్.ఎన్. రెడ్డి, వినయ్ ,రాజేష్, కిరణ్, నాగరాజు, ప్రశాంత్ ,పవన్, వెంకట్ ,అరుణబాబు ,ప్రశాంత్, కృష్ణ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలి

**టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగేల్లి**

మణుగూరు, జూలై 17, ప్రజాజ్యోతి:

మణుగూరు సింగరేణి ఏరియా నందు కార్మిక వర్గానికి చట్టబద్ధంగా అందవలసిన ప్రయోజనాల కోసం యాజమాన్యాన్ని ప్రశ్నించే వారికి ఏదో ఒక సాకుతో చార్జి షీట్ లు అందించి విచారణలు చేపట్టడం లో ఉన్న శ్రద్ధ కార్మిక సంక్షేమం పై పట్టింపు లేదని కార్మిక ప్రాణాలు అంటేనే లెక్కలేని విధంగా ఏరియా యాజమాన్యం వ్యవహరిస్తుందని ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి ఆరోపించారు. కెసిహెచ్‌పి, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్స్, ఏజెంట్ ఆఫీస్, ఓసి 4, ఓసి 2 డంపర్ షెడ్ ,132 కేవి సబ్ స్టేషన్ లలో సింగరేణి కార్మికుల 1000 మందికి పైగా పని చేస్తున్నారని వీరితో పాటు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులు 1500 పైగా పని చేస్తున్నారని వీరంతా విధులు నిర్వహిస్తున్న సమయంలో దురదృష్టవశాత్తు ఏదైన ప్రమాదం జరిగిన కానీ, కార్మికులు పని చేస్తున్న పని ప్రదేశాలను బట్టి వారికి హటాత్తుగా ఏదైన గుండె పోటు లాంటి ప్రాణ ప్రాయ సమస్యలు తలెత్తితే వారిని తక్షణమే హాస్పిటల్ కు చేరవేయడానికి అంబులెన్సు సౌకర్యం అందుబాటులో ఉంచవలసిన భాధ్యత యాజమాన్యం పై ఉన్నప్పటికీ పట్టింపు లేనట్టుగా వ్యవహరించడం మంచిది కాదని తెలిపారు. దానివల్ల కార్మికుల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని విధులు నిర్వహిస్తున్నారని కార్మిక ప్రాణాలతో యాజమాన్యం చెలగాటం ఆడటం దుర్మార్గమైన విధానమని ఆయన మండి పడ్డారు. గతంలో కె.సి హెచ్.పి పక్కనే ఓ సి 2 కొనసాగిన సమయంలో వీటన్నింటికి కలిపి అంబులెన్సు అందుబాటులో ఉండేదని ఓ.సి 2 సైట్ దూరంగా మార్చు చెందడం వల్ల సైట్ తో పాటు అంబులెన్సు కూడా అక్కడికి అధికారులు తరలించారని దాని స్థానంలో మరో ప్రత్యామ్నాయ అంబులేన్స్ కార్మికులకు అందుబాటులో ఉంచవలసిన యాజమాన్యం ఆ దిశగా నేటికీ అలోచన చేయకపోవడం కార్మికుల ప్రాణాల పై ఎంత పట్టింపు ఉందో అర్థం అవుతుందని తెలిపారు. కార్మిక ప్రాణాలకు ప్రాణ వాయువుగా ఉపయోగ పడే అంబులెన్స్ అత్యవసర సేవలు యాజమాన్యం గుర్తించి కె. సి హెచ్. పి పరిధిలో అంబులెన్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. కె. సి హెచ్. పి నందు మొదటి షిఫ్ట్ విధులకు హాజరైన హనుమంతు అనే కార్మికుడు సొమ్మసిల్లి కింద పడి పోవడం తో తనకు ఫస్ట్ ఎయిడ్ చేయాలని తోటి కార్మికులు గని లోనీ ఫస్ట్ ఎయిడ్ రూం కు తీసుకవెళ్తే చికిత్స అందించడానికి రూం అధ్వాన్నంగా ఉందని కనీస సౌకర్యాలు లేకపోవడం తో ఓ ర్ మెన్ రూమ్ కు తరలించి ఫస్ట్ ఎయిడ్ సేవలు అందించి అంబులెన్సు కు ఫోన్ చేస్తే ఓసి 2 నుంచి కెసిహెచ్‌పి రావడానికి 30 నిమిషాల పైనే పట్టిందని ఎలాంటి ప్రాణ ప్రాయం జరుగలేదు కాబట్టి అంబులెన్స్ ఆలస్యం వచ్చిన సరిపోయిందని ఆత్మవసర పరిస్థితి ఏర్పడితే మా ప్రాణాలకు దిక్కెవరు అంటూ కార్మికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు కార్మిక ప్రాణాలకు విలువ ఇచ్చి కె సి హెచ్ పి నందు అందుబాటులో అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.



# మహోన్నత త్యాగానికి ప్రతీక మొహర్రం : కొత్వాల





పాల్వంచ, జూలై 17, ప్రజాజ్యోతి: మహోన్నత త్యాగానికి, మతసామరస్యానికి ప్రతీక మొహర్రం అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకొనే మొహర్రం సందర్భంగా బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కారక వాగులో గిరిజనులు ఏర్పాటు చేసిన పీర్ల చావడిలో మొహర్రం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హిందువులు, ముస్లింలు మొహర్రంను కలిసి నిర్వహించి సోదరభావం చాటుతున్నారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం ముస్లిం పెద్దలు ప్రాణాలు సైతం కోల్పోయారని, వారి త్యాగాల చిహ్నంగా జరుపుకొనే రోజు మొహర్రం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, మొహర్రం ఉత్సవ నిర్వాహకులు, గిరిజన నాయకులు బానోత్ హుస్సేన్, జాటోత్ బాలాజీ నాయక్, అజ్మీరా రవి, అజ్మీరా ప్రశాంత్, నూనావత్ రూప్ సింగ్, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, గందు భరత్, వజ్జల రాము, కొండల రావు, చిన్నపండు తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ స్క్రాప్ తరలింపుపై నిపుణుల కమిటీ విచారణ చేయాలి

- ఎమ్మెల్యే కేటీపీఎస్ ప్లాంట్ ను రెండుసార్లు సందర్శించి ఏం సాధించారు!?

- కలెక్టర్ చేపడుతానన్న శాఖాపరమైన విచారణ నివేదికను బహిర్గతం చేయాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



పాల్వంచ, జూలై 17, ప్రజాజ్యోతి: కేటీపీఎస్ పాత ప్లాంట్ స్క్రాప్ తరలింపులో జరిగిన అవినీతిపై నిపుణుల కమిటీతో విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ మొదటి వారంలోనే కేటీపీఎస్ పాత ప్లాంట్ స్క్రాప్ తరలింపు పై ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తాయని అన్నారు. టెండర్ల ప్రక్రియలో కూడా అనేక అవకతవకలు జరిగాయని పలు మీడియా ఛానెల్స్, వార్తా పత్రికల కథనాలను ప్రచురించాయని ఈ క్రమంలో నిజాలను నిగ్గుతేల్చాలని మొట్టమొదటగా స్పందించింది బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే...దానికి స్పందించిన జెన్కో ఉన్నతాధికారులు విచారణ కమిటీ నియమించారని స్పష్టం చేశారు. అయితే గతంలో ఆరోపణలు వచ్చినప్పుడు స్పందించని స్థానిక శాసనసభ్యులు కూనంనేని స్క్రాప్ 80 శాతం తరలించిన తర్వాత స్పందించడంలో ఉన్న ఆంతర్యమేంటని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో రెండుసార్లు కేటీపీఎస్ ను సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే ఏం సాధించారని ప్రశ్నించారు. కనీసం స్క్రాప్ తరలింపు ప్రక్రియను కూడా నిలుపుదల చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. అదే విధంగా కూలింగ్ టవర్లు కూల్చివేతకు అనుమతులు మంజూరు చేసే క్రమంలో గత కలెక్టర్ నిబంధనలు తుంగలో తొక్కి పాత డేట్ తో అనుమతులు మంజూరు చేయడం ఏంటని జెన్కో అధికారులను విలేకరుల సమక్షంలో ప్రశ్నించిన ఎమ్మెల్యే ఇప్పుడు ఎందుకు మౌనంగా వున్నారో తెలపాలన్నారు. అదేరోజు శాఖాపరమైన విచారణ జరుపుతామని చెప్పిన జిల్లా కలెక్టర్ విచారణ ఎంత వరకు వచ్చిందో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు స్క్రాప్ తరలింపు ప్రక్రియ నిలుపుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ చెప్పినప్పటికీ స్క్రాప్ ఏవిధంగా తరలిపోతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా జెన్కో ఉన్నతాధికారులు నిబద్ధతతో వ్యవహరించి స్క్రాప్ తరలింపులో జరిగిన అవకతవలపై ఉన్నతస్థాయి అధికారుల నిపుణుల కమిటీతో విచారణ జరిపించి, నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు కాటబోయిన వసుంధర, రంజిత్, సరోజ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల రక్తంతో తడిసిన బొగ్గుబావి

-నాడు సంచలనం సృష్టించిన 43 మంది మృతి

-ఘటన జ్ఞాపకంగా మిగిలిన మొహరం పండుగ



ఇల్లందు, జులై 17, ప్రజాజ్యోతి: ఇల్లందు 24 ఏరియా లో మొహర్రం రోజున సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా స్టట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, ఉద్యోగులు, కార్మికుల రక్తంతో బొగ్గుబావి తడిసిందని టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు గుర్తు చేశారు. బుధవారం స్మృతి వనం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జియం జాన్ ఆనంద్ మాట్లాడుతూ 1938వ సంవత్సరం ఇల్లందులో దాదాపు 37 మంది పురుషులు, 6గురు మహిళా ఉద్యోగులు మొత్తం 43 మంది మృతి చెందారన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఏటా వారి జ్ఞాపకార్థం మొహరం నాడు గని ప్రదేశంలో సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము. సింగరేణి స్మృతివనాన్ని సుందరంగా తీర్చిదిద్ది సింగరేణి పుట్టినిల్లయిన ఇల్లందును కాపాడి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. మొహరం నాడే ఈ విషయ ఘటన జరగటంతో మొహరం నాడు ఇల్లందు ఏరియాలో సెలవు దినంగా నేటికీ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కానీ ఇప్పటికీ ఈ స్మృతి వనాన్ని అభివృద్ధి చేయకుండా సింగరేణి నిర్లక్ష్యం చేస్తుందని, ఈ ప్రదేశాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని కోరారు. సింగరేణి పుట్టినిల్లయిన ఇల్లందులో నూతన బావులను ఏర్పాటు చేసి పూర్వవైభవాన్ని తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, ఎర్రబెల్లి కృష్ణయ్య, ఇల్లందు వ్యవసాయం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లాల్ సింగ్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, నాయకులు ఎండి జబ్బర్, అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, రాచపల్లి శ్రీను, సర్దార్, హరి ప్రసాద్ యాదవ్, మహమ్మద్ రబ్బు, చాంద్ పాషా, లలిత్ పాసి, మునిగంటి శివ, పాలడుగు రాజశేఖర్, సత్యనారాయణ, కుక్క రాము, ఇమ్రాన్, రామ్ లాల్ పాసి, గోపాల్, జనార్ధన్, కమ్ముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుతానుపాడులో వైద్య శిబిరం



పాల్వంచ, జూలై 17, ప్రజాజ్యోతి: పాల్వంచ డివిజన్ లోని ఉల్వనూరు గ్రామ పంచాయతీ పరిధిలోని చిరుతానుపాడు మారుమూల అటవీ గ్రామంలో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు వైద్య బృందాన్ని పంపి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి గిరిజనులందరికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని డిఎం హెచ్ఓ భాస్కర్ అన్నారు. బుధవారం ఉల్వనూరు గ్రామపంచాయతీ లోని చిరుతనుపాడులోని గుత్తికోయ ఆవాసాలలో ప్రతి ఇంట్లో చిన్నపిల్లల నుండి మొదలుకొని పెద్దవారి వరకు ఆరోగ్యం బాగాలేదని అనే సమాచారం పిఒ దృష్టికి రాగా ఆయన స్పందించి వెంటనే డిఎంహెచ్ఓ కి సమాచారం అందించగా, వైద్య సిబ్బంది కాలినడకన ఆ గ్రామాన్ని సందర్శించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు చేయించడం జరిగిందని ఆయన అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వలన, కొందరికి వైరల్ జ్వరాలు సోకినాయని అలాగే చిన్నపిల్లలు సరియైన ఆహారం తీసుకోక పోవడం వలన రక్తహీనతతో బాధపడుతున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగిందని, చిన్నపిల్లలకు ఎటువంటి ఆహారం పెట్టాలో కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి ముందు ఇంటి వెనక డ్రైనేజీలలో మురికి నీరు చేరకుండా జాగ్రత్త వహించాలని ప్రజలకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఆ గ్రామం బాహ్య ప్రపంచానికి దట్టమైన అటవీ ప్రాంతంలో ఉండడం వలన, అలాగే ఆ గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం వలన ఎవరికైనా జ్వరాలు కానీ అస్వస్థతకు గురైనప్పుడు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాకుండా నాటు వైద్యం మీద ఆధారపడుతున్నారని, దానివలన వారికి వచ్చిన జ్వరం గాని ఇతర రుగ్మతలు గాని తగ్గడం లేదని అన్నారు. ప్రస్తుతం డాక్టర్లందరూ ఇంటింటికి తిరిగి అందరికీ వైద్య పరీక్షలు చేసి మందులు అందించడం జరిగిందని, చిన్నపిల్లలకు సరియైన పౌష్టికాహారం అందించే విధంగా తల్లిదండ్రులకు తెలియజేశామని అన్నారు. ఇకముందు ఈ గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ చూపి తప్పనిసరిగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి గుత్తి కోయ గిరిజనులందరూ ఆరోగ్యవంతులుగా ఉండే విధంగా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తేజశ్రీ, రాజు, ప్రతాప్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లపల్లి నూతన పత్రిక సంగం ఏకగ్రీవ ఎన్నిక





ఆళ్లపల్లి, జూలై 17, ప్రజాజ్యోతి: ఆళ్లపల్లి మండల ప్రెస్ క్లబ్ ఎన్నిక బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బోదకుంట బిక్షం (ప్రజాపక్షం), ప్రధాన కార్యదర్శిగా, కోతి చంద్రశేఖర్ (నమస్తే తెలంగాణ), గౌరవ అధ్యక్షులుగా కాసనబోయిన వెంకటేశ్వర్లు(వార్త), గౌరవ సలహాదారి పరమ ప్రభాకర్(ఆంధ్రప్రభ), కార్యదర్శి, మండలజోగ్ సదానంద చారి (సూర్య), ఉపాధ్యక్షులు, బూర్గ సతీష్ (జనం సాక్షి), కోశాధికారి, బూరుగడ్డ సత్యరాజు (మన తెలంగాణ) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బోదకుంట బిక్షం ప్రధాన కార్యదర్శి కోతి చంద్రశేఖర్ మాట్లాడుతూ... మండలం ఏర్పడిన 8 సంవత్సరాల నుండి ప్రజలకి ప్రభుత్వాలకి మధ్య వారధిగా ప్రజా సమస్యలు పరిష్కారంలో మా వంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రజా సమస్యలతో పాటు, తోటి పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అందించే అనేక రాయితీలు వారికి వర్తించేలాగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుంతోజు నవీన్ ( ఈనాడు), ఈశ్వర్ రోజు సద్గుణ చారి ( ప్రజాజ్యోతి), అంబోజు ప్రవీణ్ (నినాదం) తదితరులు పాల్గొన్నారు.

## మాదాక ద్రవ్యాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహనా తప్పనిసరి



**ఇల్లందు, జులై 17, ప్రజాజ్యోతి:**
మాదాక ద్రవ్యాలు, డ్రగ్స్, మత్తు పదార్ధాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ కోరారు. బుధవారం పట్టణంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ CI సత్యనారాయణ సార్ గారు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు చాకచక్యంగా వ్యవహరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాలు అధికమయ్యాయని, ప్రజలు జాగ్రత్తగా ఉంటూ సైబర్ నేరాలను తిప్పి కొట్టాలన్నారు. ఇల్లందులో ప్రాంతంలో సైబర్ నేరాలకు కొంత మంది వ్యక్తులు మోసపోయారని తెలిపారు. ప్రజలు మోసాలకు గురికాకుండా ఉండాలని జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. అనంతరం సీఐని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్ఐ నాగేశ్వర్ రావు, ఏఎస్ఐ రవి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ముదస్సర్ హుసైన్, పిడి నజీముద్దీన్, సంధ్య, హరీష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎన్జి గ్యాస్ బంక్ ప్రారంభం




**ఇల్లందు, జులై 17, ప్రజాజ్యోతి:**
పట్టణంలోని జానప్రియ ఫిల్లింగ్ స్టేషన్, మేఘా గ్యాస్ సంస్థ కలిసి సిఎన్జి గ్యాస్ బంక్ ను బుధవారం సతీష్ లాల్, వంశీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మారుతున్న కాలానికి అనుగుణంగా గ్యాస్ వాహనాలు పెరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే గ్యాస్ వాహనాలు వాడే వారు ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ వెళ్ళివలసి వస్తుందని, దానిని దృష్టిలో పెట్టుకొని ఇల్లందులో సైతం సిఎన్జి గ్యాస్ బంక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వినియోగదారులకు జానప్రియ ఫిల్లింగ్ స్టేషన్ లో పూర్తి నాణ్యతతో పెట్రోల్, డీజిల్ అందించడం జరిగిందని పేర్కొన్నారు. గ్యాస్ వాహనాలు వినియోగించే వాహనదారులు సిఎన్జి గ్యాస్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేఘా గ్యాస్ సంస్థ ప్రతినిధులు, జానప్రియ ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం అందజేసిన ముద్రగడ



**ఇల్లందు, జులై 17, ప్రజాజ్యోతి:**
పట్టణంలోని 3వ వార్డుకు చెందిన టీడీపీ నాయకుడు పసుపులేటి సత్యనారాయణ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. బుధవారం ఆయన దశ దిన కర్మలకు టీడీపీ ఇల్లందు నియోజకవర్గ కో – ఆర్డినేటర్ ముద్రగడ వంశీ వారి స్వగృహనికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ పసుపులేటి కుటుంబం పార్టీకి చాలా సేవలు చేసిందని, సత్యనారాయణ మృతి చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పసుపులేటి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సత్యనారాయణ భార్య సామ్రాజ్యం, కుమారులు, రామకృష్ణ, ప్రసాద్, సతీష్, మహిళా నాయకురాలు బొందలి విజయ, కాగితం సుజాత, ఆకుల వెంకట్ రత్నం, బలసు రోజా, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి, జెకె జానీ, వాసం వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి స్ట్రట్ ఇంక్లైన్ గని ప్రమాద మృతులకు ఘన నివాళులు





**ఇల్లందు, జులై 17, ప్రజాజ్యోతి:**
ఇల్లందు 24 ఏరియాలో మొహర్రం రోజున సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా స్ట్రట్ ఇంక్లైన్ గని ప్రమాదంలో మరణించిన అధికారులు, ఉద్యోగులకు బుధవారం జియం జాన్ ఆనంద్, అధికారులు ఘన నివాళర్పించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ 1938వ సంవత్సరం ఇల్లందులో దాదాపు 37మంది పురుషులు, 6గురు మహిళా ఉద్యోగులు మొత్తం 43మంది మృతి చెందారన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఏటా వారి జ్ఞాపకార్థం మొహరం రోజున గని ప్రదేశంలో సంస్మరణ సభ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని పేర్కొన్నారు. నాడు వారు వేసిన బాటలు నేటి భావితరానికి నాంది అయ్యాయన్నారు.

ఆనాడు 1886 సంవత్సరంలో డా. కింగ్ అనే భూగర్భ శాస్త్రవేత్త ఇల్లందు పరిసర ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని కనుగొనడం జరిగిందని తెలిపారు. అప్పుడు ఉన్న బ్రిటీషర్స్ దక్కన్ కంపెనీ పేరా 1889 సంవత్సరంలో ఇక్కడ బొగ్గు బావులు తవ్వడం ప్రారంబించి మొట్టమొదటిసారిగా సింగరేణిలో 59,671 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తూ 49 ఏళ్ళు పని చేస్తూ ఉన్నక్రమంలో దురదృష్టవశాత్తు 1938లో మార్చి 12న ఒక పెద్ద ప్రమాదం సంభవించిందన్నారు. అనాడు ఈ బ్రిటిషర్స్ కింగ్ సీం ద్వారా చక్కటి నాణ్యమైన బొగ్గును తీస్తూ వస్తున్న సమయంలో ఒక ప్యానల్ స్ట్రట్ ఇంక్లైన్ కు దగ్గరగా 100 మీటర్ల లోతులో ఉన్నదానిని 1937లో ప్రారంభించి 9 నెలలుగా పనిచేస్తున్నారని, ఆ సమయంలో ఈ సాండ్ స్టోవింగ్ లేటెస్ట్ టెక్నాలజీ లేక కేవలం కేవింగ్ మెథడ్ ద్వారా పనిచేయడం జరిగిందన్నారు. ఐసోలేషన్ గోడలు కట్టడం కొరకు అక్కడ ఉన్న షెల్ బొగ్గు పెల్లలతో గోడలు నిర్మించడం కొరకు పై నుండి బోర్వెల్ వేసిదానిద్వారా మట్టినీరు పంపించి గోడలు నిర్మించే ప్రక్రియ జరుగుతున్న సమయంలో 1938 మార్చి 12న దాదాపు రాత్రి 11 గంటలకు ఈ ప్రదేశంలో ఉన్న గనుల మేనేజర్ ఆర్ఎల్ యాండ్రూస్ ఆధ్వర్యంలో పని జరుగుతున్న తరుణంలో అక్కడ ఒక పెద్ద బండ కూలడంతో కార్బన్ మోనాక్సైడ్ బయటకు వచ్చి గోడలు పడిపోవడం జరిగిందని గుర్తు చేశారు. అదే సమయంలో అక్కడ పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు వెలువడిన విషవాయువును పీల్చడం ద్వారా ప్రాణాలు కోల్పోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషాద ఘటన నేపథ్యంలో సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యం మొహర్రం పండుగను సెలవు దినంగా, ఇల్లందు ఏరియాలో శుక్రవారం వారాంతపు సెలవు దినంగా ప్రకటించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏజియం (ఐడి) యం. గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం (పర్సనల్) జీవి. మోహనరావు, డిజియం (సివిల్) రవి కుమార్, అధికారులు ధనుజయ రెడ్డి, అంజి రెడ్డి, శివ కుమార్, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ నాయకుడు మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి జిల్లా ఎండబెట్టి మైదాన ప్రాంతానికి నీళ్లు తీసుకెళ్లడం ద్రోహం

**-రోళ్లపాడు రిజర్వాయర్ ను పూర్తి చేయాలి**

**-సీతారాం ప్రాజెక్టు నీళ్లను మొదటి ప్రాధాన్యతగా జిల్లాకు ఇవ్వాలి**



**టేకులపల్లి, జూలై 17, ప్రజాజ్యోతి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేయబడిన సీతారాం ప్రాజెక్టు నీళ్లను తలాపున ఉన్న ప్రాంతానికి ఇవ్వకుండా మైదాన ప్రాంతానికి తీసుకెళ్లడం జల దోపిడికి నిదర్శనమని ఉమ్మడి జిల్లాకు మంత్రులుగా ఉన్నవారు ఆదివాసి జిల్లాకు అన్యాయం చేయడం క్షమించరానిదని సీతారామ ప్రాజెక్టు నీళ్లు మొదటి ప్రాధాన్యతగా భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని ఆ తర్వాత మిగులు నీళ్లను మైదాన ప్రాంతానికి తీసుకెళ్లేందుకు అభ్యంతరం లేదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జె. సీతారామయ్య డిమాండ్ చేశారు. బుధవారం బద్దుతండాలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీళ్లను కొత్తగూడెం జిల్లాకు ఇచ్చేందుకు రోళ్ల పాడు రిజర్వాయర్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. 2016 ఫిబ్రవరిలో 16న రోళ్లపాడు చెరువును రిజర్వా యర్ గా చేస్తామని, ఇల్లందు నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి నీళ్లు అందిస్తామని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ శిలాఫలకం వేశారని గుర్తు చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్ళు రోల్లపాడు చెరువుకు అందించే కాలువలను 9 ఏళ్లుగా పూర్తి చేయలేదని తెలిపారు. పాలేరు చెరువుకు నీళ్లు అందించే కాల్వలను ఆగ మేఘాల మీద పూర్తి చేసి ముగ్గురు మంత్రులు ఇటీవల ట్రైల్ రన్ కూడా చేశారని పేర్కొన్నారు. రోళ్లపాడు రిజర్వాయర్ శంకుస్థాపన చేసిన రోజే భక్త రామదాసు ప్రాజెక్టును శంకుస్థాపన చేశారని 10 నెలల కాలంలోనే భక్త రామదాసు ప్రాజెక్టును పూర్తి చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా సీతారామ ప్రాజెక్టును జిల్లాకు అందించే రోళ్లపాడు రిజర్వాయర్ పనులు చేపట్టకుండా విస్మరించడం జిల్లా ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం చూస్తే ఆదివాసీ లు, గిరిజనులపై బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వానికి ఉన్న కపట ప్రేమను తెలియజేస్తుందని విమర్శించారు. ఆదివాసి గిరిజనుల భూములు బీడుబడి పోతుంటే నాగార్జునసాగర్ ఆయకట్టులో ఉన్న భూములకు సీతారామ నీళ్లు అందించడానికి నిన్న బిఆర్ఎస్ లాగే కాంగ్రెసు ప్రభుత్వం పూనుకోవటం దుర్మార్గమైందన్నారు. తక్షణమే రోళ్లపాడు రిజర్వాయర్ ను పూర్తిచేయాలని, బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా చేయాలని సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు మహ బూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలన్నింటికీ సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రాంతానికి న్యాయంగా రావాల్సిన జలాల సాధనకై మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రెండు న్యూడెమోక్రసి పార్టీల ఆధ్వర్యంలో జరిగే ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి హర్జా, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భాను చందర్, ఐఎఫ్టియూ జిల్లా నాయకుడు కొండపల్లి శ్రీనివాస్, నాయకులు నర్సింగ్, భూక్య. కిర్య, రఘు, బాల, బద్య, హుస్సేన్, వాల్యి, ప్రసాద్, శంకర్, వెంకట్, సుక్కు, మణి, కాటేశ్వరి, కాంతి, మారోని, లలిత, శౌరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు శాపంగా మారిన రుణమాఫీ మార్గదర్శకాలు



**టేకులపల్లి, జూలై 17, ప్రజాజ్యోతి:**
రైతు రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు రైతుల పాలిట శాపంగా మారాయని బిఆర్ఎస్ టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పక్కనపెట్టి రేవంత్ రెడ్డి 100 రోజుల్లో ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని ప్రగల్బాలు పలకడం జరిగిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్ల రేషన్ కార్డు రైతులకు అదే విధంగా ఐదు ఎకరాల రైతులకు ఒకే బ్యాంకు దగ్గర అప్పు ఇలాగే రకరకాలుగా మరింత మార్గదర్శకాలతో రైతులను గందరగోళంలో నెట్టి నారని విమర్శించారు. రైతులందరికీ ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

## నాట్యరవళి డాన్స్ పోటీలో విద్యార్థుల ప్రతిభ



**పాల్వంచ, జూలై 17, ప్రజాజ్యోతి:**
ఇటీవల విశాఖ పట్నంలోని కళా భారతి ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ స్థాయి నాట్యరవళి డాన్స్ కాంపిటీషన్ లో పాల్వంచకు చెందిన 9 మంది విద్యార్థినీలు ప్రతిభ చాటారు. పలు విభాగాల్లో విద్యార్థులు ధాత్రి శ్రీ, మాన్విత, సంకీర్తన, యోషిత, కార్తీక, శ్రీ మీనాక్షి, యశశ్విత, సహారిక, నీరజ తదితరులు ప్రథమ, ద్వితీయ, తృతీ య, జ్యూరీ, చైర్మన్, కన్సోలేషన్, బహుమతులు సాధించారు. ఈ మేరకు విద్యార్థినిలను సంతోషిని నాట్య నిలయం టీచర్ రమాదేవి రామ్ అభినందించారు.



# ఏజెన్సీలో... డ్రాగన్ ఫ్రూట్

**మూడు ఎకరాల్లో సాగు చేస్తున్న రైతు**

**ఈ ఏడు పదిహేను టన్నుల పంట అంచనా**

**ఆర్థికంగా ఎదిగేందుకు రైతు వినూత్న ప్రయత్నం**

**యువ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న కొమ్మ సత్యనారాయణ**



డ్రాగన్ ఫ్రూట్ ఈ మధ్యకాలంలో ఈ పేరు తెలియని వారు ఉండరు. డ్రాగన్ ఫ్రూట్ మంచి ఔషధంగా పని చేస్తుంది. ఈ పండులో వ్యాధి నిరోధకశక్తి అధికంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కిడ్నీ సంబంధ వ్యాధులకు, అజీర్ణ సమస్యలకు ఈ పండు ఔషధంగా పనిచేస్తుంది. ఈ పంట రైతులకు దీర్ఘకాలిక ఆదాయాన్ని అందిస్తుంది. రాష్ట్రంలో ఈ పంట సాగు విస్తీర్ణం ఇప్పుడిప్పుడే పెరుగుతున్నది. ఏజెన్సీ ప్రాంతాల్లో వరి సాగు, మొక్కజొన్న, పంటలేకాక డ్రాగన్ ఫ్రూట్ లాంటి పంటలను కూడా సాగు చేయవచ్చునని ఓ యువ రైతు నిరూపిస్తున్నాడు.

*మణుగూరు / కరకగూడెం, జులై 17, ప్రజాజ్యోతి*

పినపాక నియోజకవర్గంలోని కరకగూడెం మండలం అనంతారం గ్రామ పంచాయితీలో సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో డ్రాగన్ ఫ్రూట్ పంటను సాగు చేస్తున్న కొమ్మ సత్యనారాయణ అనే రైతు పలువురు యువ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. 2022 సంవత్సరంలో 15 లక్షల పెట్టుబడితో మొదలు పెట్టిన డ్రాగన్ ఫ్రూట్ సాగు మూడు సంవత్సరాలకు కాపుకు వస్తుందని అన్నారు. ఈ పంట జూన్ నెల నుండి అక్టోబర్ వరకు పండ్లను అందిస్తుందని రైతు చెబుతున్నారు. గత సంవత్సరం ఐదు టన్నుల వరకు దిగుబడి వచ్చిందని, ఈ ఏడాది 15 టన్నుల వరకు సాగు వస్తుందని సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మణుగూరు మార్కెట్లో ప్రస్తుతం కేజీ 200 రూపాయలకు అమ్ముతున్నట్లు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం పండ్లు కోతకు వచ్చాయని, ఇక్కడి నుండి భద్రాచలం, కొత్తగూడెం, ఇల్లందు పట్టణాలకు సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు. ఈ పండ్లకు మార్కెట్లో మంచి ధర పలుకుతుండడంతో ఈ సాగును ఎంచుకోవడం జరిగిందన్నారు. అందరూ పండించే పంటలే కాకుండా వినూత్నంగా ఆలోచించి డ్రాగన్ ఫ్రూట్ పంటను సాగు చేయడాన్నీ పలువురు రైతులు అభినందిస్తున్నారు.

## మణుగూరు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి

కరకగూడెం మండలం అనంతరం గ్రామం నుండి రైతు సత్యనారాయణ మణుగూరు పట్టణానికి డ్రాగన్ ఫ్రూట్స్ ని సరఫరా చేస్తున్నారు. అనంతరం గ్రామంలో రోడ్డు ప్రక్కనే గల తోట నుండి నేరుగా సేకరించి తోపుడు బండిపై పెట్టి అమ్ముతున్నారు. ఈ వర్షాకాలంలో విషజ్వరాలు వచ్చే సమయంలో ఈ పండ్లను తినేందుకు ప్రజలు కూడా ఆసక్తి చూపుతున్నారు. డాక్టర్లు కూడా ఈ పండు తినడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ముఖ్యంగా షుగర్ వ్యాధిగ్రస్తులు చాలా సమస్యల నుండి ఉపశమనం పొందుతారని చెబుతుండడంతో వైద్యుల సలహాల మేరకు పండ్లనుకునేందుకు ప్రజలు ఇష్టపడుతున్నారు. ఒకప్పుడు విదేశీ పండుగ పేరుగాంచిన డ్రాగన్ ఫ్రూట్ సాగు మన ప్రాంతంలో కూడా అందుబాటులోకి రావడం చెప్పుకోదగ్గ విషయం.







## డ్రాగన్ పండులో పోషకాలు మెండు..

డ్రాగన్ ఫ్రూట్ నందు పోషకాలు మెండుగా ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ పండులో పీచు పదార్థాలు, పాస్పరస్, మెగ్నీషియం, మాంసకృతులు, ఐరన్, జింక్ పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, వీటిని తినడం ద్వారా రక్తహీనత అధిగమిస్తుందని ఇందులోని పిఠాయా అనే పదార్థం రోగ నిరోధక శక్తిని పెంచుతుందని చెబుతున్నారు. ఇందులోని విటమిన్లు చక్కర స్థాయిని అదుపు చేయడంలో ఉపయోగపడతాయని నీరు, పీచు పదార్థాలు అధికంగా ఉండటం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండడంతో పాటు అధిక బరువు తగ్గే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. సీజనల్ వ్యాధులు ముంచుకొస్తున్న తరుణంలో రక్తహీనత ఉన్నవారు, రోగ నిరోధక శక్తి తగ్గిన వారు, గుండెపోటు సమస్యలు ఉన్నవారు ఈ పండ్లను తినడం ద్వారా ఉపశమనం పొందవచ్చునని వైద్యులు సలహా ఇస్తున్నారు.